క్లుప్తంగా

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత



లబ్ధిదారునికి చెక్కు అందిస్తున్న బాలరాజు

టి.నరసాపురం: ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రోగులను ఆదుకుంటున్నారని ఎమ్మెల్యే తెల్లం బాలరాజు అన్నారు. రెండు కాళ్లకు శస్త్రచికిత్స చేయించుకున్న టి.నరసాపురానికి చెందిన జె.శ్రీనివాసరావుకు వైద్యం నిమిత్తం బాలరాజు సిఫార్సుతో సీఎం సహాయనిధి నుంచి రూ.1.50 లక్షలు మంజూరయ్యాయి. ఈ చెక్కును గురువారం టి.నరసాపురంలో బాలరాజు శ్రీనివాసరావుకు అందజేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సామంతపూడి బాల సూర్యనారాయణరాజు, పార్టీ మండల కన్వీనర్ శ్రీనురాజు, వాసిరెడ్డి మధు, దేవరపల్లి ముత్తయ్య, సీతారామ్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ పోలవరం పరిశీలకులుగా శ్రీను

బుట్టాయగూడెం: వైఎస్సార్ సీపీ పోలవరం నియోజకవర్గ పరిశీలకులుగా నందెపు శ్రీను నియమితులయ్యారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాలతో శ్రీనును పరిశీలకులుగా నియమించినట్టు పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి ఉత్తర్వులు గురువారం వెలువడ్డాయి.

మంచినీటి ఎద్దడి రాకుండా చర్యలు

జంగారెడ్డిగూడెం: రానున్న వేసవిలో పట్టణంలో నీటిఎద్దడి రాకుండా చర్యలు చేపట్టాలని మున్సిపల్ చైర్‌పర్సన్ బత్తిన లక్ష్మి అన్నారు. గురువారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో వాటర్ వర్కర్స్, ఇంజినీరింగ్ సెక్రెటరీలతో ఆమె సమావేశం నిర్వహించారు. ట్యాంకులు, పైప్‌లైన్లకు లీకేజీలు ఉంటే వెంటనే మరమ్మతులు చేపట్టాలని లక్ష్మి ఆదేశించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ ముప్పిడి వీరాంజనేయులు, పార్టీ పట్టణ అధ్యక్షుడు అచ్యుతరామయ్య, నాయకులు బత్తిని చిన్న, దుర్గాప్రసాద్, ఏఈ సంధ్యారాణి, వాటర్ వర్కర్స్ పాల్గొన్నారు.

సొసైటీ డైరెక్టర్ భుజంగరెడ్డికి సత్కారం

జంగారెడ్డిగూడెం రూరల్: సొసైటీ సేవలను సద్వినియోగం చేసుకోవాలని జెడ్పీటీసీ పోల్నాటి బాబ్జి రైతులకు సూచించారు. జంగారెడ్డిగూడెం మండలం గురవాయిగూడెం సొసైటీ డైరెక్టర్‌గా నియమితులైన దల్లి భుజంగరెడ్డిని గురువారం ఘనంగా సత్కరించారు. సొసైటీ చైర్మన్ కొలనువాడ సాయిరాజు మాట్లాడుతూ రైతుల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పరిపాలన చేస్తుందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ గుబ్బల సత్యవేణి, ఎంపీటీసీ కొయ్యా రమారెడ్డి, రాష్ట్ర రెడ్డి కార్పొరేషన్ డైరెక్టర్ జ్యోతిక రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జగనన్నకు జేజేలు



గురవాయిగూడెం సీఎం జగన్‌కి జేజేలు పలుకుతున్న మహిళలు

జంగారెడ్డిగూడెం రూరల్: మహిళల ఖాతాలో వైఎస్సార్ చేయూత నగదు జమ కావడంపై హర్షం వ్యక్తం చేస్తూ జంగారెడ్డిగూడెం మండలం గురవాయిగూడెంలో మహిళలు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి జేజేలు పలికారు. కార్యక్రమంలో సర్పంచ్ గుబ్బల సత్యవేణి, ఎంపీటీసీ కొయ్యా రమారెడ్డి మాట్లాడుతూ అనేక సంక్షేమ పథకాలను మహిళలకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చేరువ చేశారని, మహిళల సంక్షేమానికి పెద్దపీట వేశారని కొనియాడారు. శ్రీనివాసపురం సచివాలయంలో వైఎస్సార్ చేయూత ముఖ్యమంత్రి కార్యక్రమాన్ని మహిళలు, ప్రజాప్రతినిధులు వీక్షించారు. సర్పంచ్ యడ్లపల్లి రాధిక, ఉప సర్పంచ్ పోల్నాటి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

శాస్త్రోక్తంగా శివపార్వతుల కల్యాణం



శివపార్వతుల కల్యాణం నిర్వహిస్తున్న దృశ్యం

కొయ్యలగూడెం: మహాశివరాత్రిని పురస్కరించుకొని గురువారం పలు శివాలయాల వద్ద శివపార్వతుల కల్యాణోత్సవం శాస్త్రోక్తంగా నిర్వహించారు. పులివాగు శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి శివాలయం వద్ద అర్చకులు వెలవల్లపల్లి నాగలింగ సత్యనారాయణ మూర్తి ఆధ్వర్యంలో శివపార్వతుల కల్యాణ మహోత్సవం నిర్వహించారు. అంకాలగూడెం శ్రీ ఉమా సమేత బోగలింగేశ్వర స్వామి ఆలయంలో విశేష పూజలు, హోమాలు, శివపార్వతుల కల్యాణం అర్చకులు మామిళ్లపల్లి శివానందలచార్యుల నేతృత్వంలో నిర్వహించారు.

జగన్ హయాంలో మహిళలకు ప్రాధాన్యత



టి.నరసాపురం : వైఎస్సార్ సీపీ పోలవరం ఇన్‌చార్జి తెల్లం రాజ్యలక్ష్మిని సన్మానిస్తున్న మహిళలు



కామవరపుకోట : మహిళా దినోత్సవంలో పాల్గొన్న ఎంపీపీ విజయలక్ష్మి, మహిళా మండలి సభ్యులు



కొయ్యలగూడెం : పీహెచ్‌సీలో మహిళా దినోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

పోలవరం వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి రాజ్యలక్ష్మి

టి.నరసాపురం: సంక్షేమ పథకాల నుంచి రాజ్యాధికారం వరకు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మహిళలకే ప్రాధాన్యత ఇస్తున్నారని వైఎస్సార్ సీపీ పోలవరం నియోజకవర్గ ఇన్‌చార్జి తెల్లం రాజ్యలక్ష్మి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం కొల్లివారిగూడెం, టి.నరసాపురంలలో మహిళలు నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమాల్లో ఆమె పాల్గొని మాట్లాడారు. మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతూ ముందుకు దూసుకుపోతున్నారని చెప్పారు. దేశంలో 33శాతం రిజర్వేషన్ కోసం మహిళలు పోరాడుతుంటే, రాష్ట్రంలో 50 శాతం అమలు చేసి మహిళా పక్షపాతిగా సీఎం జగన్ నిలుస్తున్నారని కొనియాడారు. ఈ సందర్భంగా రాజ్యలక్ష్మి మహిళలు ఘనంగా సన్మానించారు. కార్యక్రమాల్లో ఎంపీపీ దారబోయిన లక్ష్మీ వెంకటేశ్వరరావు, సర్పంచ్ మోదుగ సునంద, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆచంట నాగమణి, నాయకులు బుర్ల దివ్యభారతి, మహిళలు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన అవసరం

చింతలపూడి : చట్టాలపై మహిళలు అవగాహన పెంచుకోవాలని జూనియర్ సివిల్ జడ్జి సి.మధుబాబు సూచించారు. స్థానిక ఐసీడీఎస్ కార్యాలయంలో మహిళా దినోత్సవం సందర్భంగా ఏర్పాటుచేసిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ పీఓ మాధవి, న్యాయవాదులు పరూఖ్, డేవిడ్‌రాజు, సోషల్ వర్కర్ ఎండి అక్బర్ ఆలీ, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

మహిళా సాధికారతే లక్ష్యం

కామవరపుకోట: మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యమని ఎంపీపీ మేడవరపు విజయలక్ష్మి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురష్కరించుకుని స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో స్థానిక డ్వాక్రా మహిళా మండలి సభ్యులతో కలిసి కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ ఎం.మల్లేశ్వరరావు, రావికంపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ఉమ్మడి భీమరాజు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమాల్లో మహిళా అధ్యాపకులను, ఉపాధ్యాయులను శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీపీ విజయలక్ష్మి మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి మహిళలకు అన్ని రంగాల్లోనూ అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని వివరించారు. కార్యక్రమంలో మద్ది ఆంజనేయస్వామి దేవస్థానం చైర్ పర్సన్ కీసరి సరితా రెడ్డి, సర్పంచ్ కరిపోతు అనూష, ఏపీఎం జ్యోతి, డ్వాక్రా మహిళా మండలి సభ్యులు స్థానిక మహిళలు పాల్గొన్నారు.

కొయ్యలగూడెం పీహెచ్‌సీలో ..

కొయ్యలగూడెం: మారుతున్న కాలానికి అనుగుణంగా అతివలు అన్ని రంగాలలో రాణిస్తూ గుర్తింపు సాధిస్తున్నారని డాక్టర్ ఎస్తేరు రాణి పేర్కొన్నారు. కొయ్యలగూడెం పీహెచ్‌సీలో మహిళా దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. వైద్యాధికారిని తస్లిమాతో కలిసి స్టాఫ్‌నర్స్‌లకు, ఏఎన్‌ఎం, సీనియర్ ఆశా కార్యకర్తలకు శాలువాలను కప్పి పుష్పగుచ్ఛాలతో అభినందించారు. డాక్టర్ కొండముది దిలీప్ కుమార్ ఆధ్వర్యంలో మహిళా అధికారులను సిబ్బందిని సత్కరించి జ్ఞాపికలు అందజేశారు. సిబ్బంది రామరాజు, మంగారావు, బోగళ్ల తులసి, మంజునాథ, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో సంక్షేమ విప్లవం



బూత్ కన్వీనర్లకు ఎన్నికలపై దిశ, నిర్దేశం చేస్తున్న కంభం విజయరాజు

చింతలపూడి: వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రమాణ స్వీకారం చేసిన నాటి నుంచీ రాష్ట్రంలో సంక్షేమ విప్లవం కొనసాగుతోందని వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త కంభం విజయరాజు అన్నారు. గురువారం స్థానిక వీకేఎం ఫంక్షన్ హాల్‌లో నియోజకవర్గ బూత్ కన్వీనర్ల సమావేశం నిర్వహించారు. విజయరాజు మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో జగనే మరోసారి ముఖ్యమంత్రి ఎందుకు కావాలి అనే విషయంపై దిశ, నిర్దేశం చేశారు. వలంటీర్లు, గృహసారథులతో పథకాల ద్వారా ప్రజలకు అందిని లబ్ధిని ప్రజలకు వివరించాలన్నారు. సీఎం జగన్ మహిళల ఆర్థికాభివృద్ధికి అనేక పథకాలు అమలు చేస్తున్నారని చెప్పారు. ప్రతిపక్ష పార్టీల ప్రలోభావాలకు లోను కాకుండ ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలన్నారు. ఏలూరు పార్లమెంట్ అభ్యర్థి కారుమూరి సునీల్ కుమార్ యాదవ్, అసెంబ్లీ అభ్యర్థినైన తనను గెలిపించి జగన్మోహన్‌రెడ్డికి కానుకగా ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో ఉభయ గోదావరి జిల్లాల రీజనల్ బూత్ కన్వీనర్ బీవీఆర్ చౌదరి, మద్ది ఆంజనేయస్వామి దేవస్థానం చైర్‌పర్సన్ కీసరి సరిత విజయభాస్కర్‌రెడ్డి, ఎంపీపీ బి.రాంబాబు నాయక్, జెడ్పీటీసీలు ఎం నీరజాసుధాకర్, కిమిడి రమేష్, పార్టీ పట్టణ కన్వీనర్ కొప్పుల నాగేశ్వరరావు, లింగపాలెం మండల కన్వీనర్ కొఠారి మోహన్‌రావు, పార్టీ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి గంధం చంటి, నియోజకవర్గ జేసీఎస్ కన్వీనర్ ఆదివిష్ణు, ఏఎంసీ మాజీ చైర్మన్లు బొడ్డు వెంకటేశ్వరరావు, మండలపు సాయిబాబు, సర్పంచ్‌లు తాండ్ర రామకృష్ణారావు, ఆర్వీ రామారావు, ఎంపీటీసీ కలకొండ రామారావు, మాజీ జెడ్పీటీసీ చేపూరి ఖాదర్‌బాబు, లింగపాలెం వైస్ ఎంపీపీ మట్టా సురేష్, బూత్ కన్వీనర్లు పాల్గొన్నారు.



యర్రగుంటపల్లిలో పార్టీశ్రేణులతో మాట్లాడుతున్న విజయరాజు

కార్యకర్తలకు అండగా ఉంటా

చింతలపూడి: కార్యకర్తలకు అండగా ఉంటానని పార్టీ సమన్వయకర్త విజయరాజు అన్నారు. గురువారం మండలంలోని యర్రగుంటపల్లి గ్రామంలో ఆయన పర్యటించారు. వైఎస్సార్ సీపీ శ్రేణులతో పరిచయ సమావేశాలు నిర్వహించారు. తనకు అవకాశం ఇచ్చిన సీఎం జగన్‌కు కతజ్ఞతలు తెలిపారు. చింతలపూడి నియోజకవర్గాన్ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని శ్రేణులను కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ తుల్లిమెల్లి రాణి, ఏఎంసీ మాజీ చైర్మన్ బొడ్డు వెంకటేశ్వరావు, వైఎస్సార్ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి గంధం చంటి, మండల పరిషత్ ఉపాధ్యక్షురాలు ఎస్ వరలక్ష్మి, వెంకటాద్రిగూడెం సర్పంచ్ ఆర్వీ రామారావు, జి.రాజేష్‌నాయుడు, చిన్న కుటుంబరావు తదితరులు పాల్గొన్నారు.

విద్యాభివృద్ధితోనే బంగారు భవిష్యత్తు



కొల్లివారిగూడెంలో పాఠశాలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బాలరాజు, తెల్లం రాజ్యలక్ష్మి

టి.నరసాపురం: భవిష్యత్తును బంగారుబాటగా మార్చేలా విద్యారంగాన్ని సీఎం జగన్‌మోహన్‌రెడ్డి తీర్చిదిద్దుతున్నారని పోలవరం ఎమ్మెల్యే తెల్లం బాలరాజు అన్నారు. మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు గురువారం వైఎస్సార్ సీపీ పోలవరం నియోజకవర్గ ఇన్‌చార్జి తెల్లం రాజ్యలక్ష్మితో కలిసి బాలరాజు ప్రారంభించారు. విద్యారంగానికి ఏ ప్రభుత్వం ఖర్చు చేయని విధంగా సీఎం జగన్ మోహన్‌రెడ్డి రూ.74 వేల కోట్లు ఖర్చు చేశారని ఆయన వివరించారు. విద్యారంగంలో ఇంగ్లిష్ మీడియం, డిజిటల్ క్లాస్ రూమ్స్, ఎనిమిదో తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ వంటి వినూత్న మార్పులు చేపట్టారని చెప్పారు. తెల్లం రాజ్యలక్ష్మి మాట్లాడుతూ సీఎం జగన్ విద్యకు పెద్దపీట వేశారని, చదువు వల్లే అభివృద్ధి సాధ్యమని అన్నారు. మక్కినవారిగూడెంలో సొసైటీ ఎరువుల గిడ్డంగి, గంగినీరుపాలెం నాయకులగూడెం, కొల్లివారిగూడెం, మధ్యాహ్నపు వారి గూడెంలలో నాడు-నేడు పాఠశాలలను, రూ.70 లక్షలతో టి.నరసాపురంలో నిర్మించిన జూనియర్ కళాశాల భవనాన్ని, అల్లంచర్ల రాజుపాలెంలో సచివాలయం, రైతు భరోసా కేంద్రం, హెల్త్ వెల్‌నెస్ సెంటర్‌ను బాలరాజు ప్రారంభించారు. తిరుమలదేవిపేటలో చేయూత మహిళ లబ్ధిదారులతో సమావేశం నిర్వహించారు. మక్కినవారిగూడెం, గంగినీడు పాలెం, కొల్లివారిగూడెం, టి.నరసాపురం, అల్లంచర్ల రాజుపాలెంలలో జగనన్న కాలనీల లబ్ధిదారులకు రిజిస్ట్రేషన్ చేసిన పట్టాలను పంపిణీ చేశారు. కార్యక్రమాల్లో జెడ్పీటీసీ సామంతపూడి బాలసూర్యనారాయణరాజు, ఎంపీపీ దారబోయిన లక్ష్మీవెంకటేశ్వరరావు, పార్టీ మండల అధ్యక్షులు శ్రీనురాజు, జిల్లా రైతు విభాగం అధ్యక్షులు వాసిరెడ్డి మధు, సహకార సంఘ చైర్మన్‌లు, పిన్నమనేని చక్రవర్తి, దాసరి రాంబాబు, వైస్ ఎంపీపీ బుర్ల దివ్యభారతి, పార్టీ మండల రైతు అధ్యక్షులు మక్కిన వెంకటగోపాలరావు, దేవరపల్లి ముత్తయ్య, మండలపు మూర్తి, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ ఆచంట నాగమణి, బండివారిగూడెం రాంబాబు, నిరీక్షణరావు, దాకారపు సూరిబాబు, బోళ్ల రంగారావు, వంటిపల్లి సుబ్రహ్మణ్యం, తోట రాంబాబు, తమ్మిశెట్టి శ్రీను, చందనాల శ్రీను, సర్పంచ్‌లు సునంద, జల్లా మూర్తి, ఎంపీటీసీలు నార్లపాటి వెంకట్రావు, అర్జా బాలయ్య పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమం జగన్ లక్ష్యం

లింగపాలెం : ప్రజల అభివృద్ధి, సంక్షేమమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వ లక్ష్యం అని ఎంపీపీ ముసునూరి వెంకటలక్ష్మి అన్నారు. స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో ఎంపీపీ వెంకటలక్ష్మి అధ్యక్షతన గురువారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. మండల వ్యవసాయాధికారి మురళీకృష్ణ మాట్లాడుతూ మండలంలో 1,666 మంది రైతులకు రూ.1.12 కోట్లు మిచ్చాంగ్ తుఫాన్ పరిహారం ప్రభుత్వం రైతుల ఖాతాల్లో జమ చేసినట్టు చెప్పారు. మండల పీఆర్‌ఏఈ కె.జగన్నాథరావు మాట్లాడుతూ మండలంలో తుఫాన్‌కు దెబ్బతిన్నా 13 రోడ్లుకు 50 కిలో మీటర్ల మేర మరమ్మతులకు రూ.49 లక్షలు మంజూరైనట్టు చెప్పారు. ఈ పనులకు టెండర్లు పిలిచామన్నారు. ఎంపీపీ వెంకటలక్ష్మి, జెడ్పీటీసీ వడ్లాని హరినాథ్ రాజు మాట్లాడుతూ మండలంలోని గ్రామాల పురోభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్టు చెప్పారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో సంక్షేమ సారధి జగనన్నకు మరోసారి పట్టం కట్టాలని కోరారు. సమావేశంలో వైస్ ఎంపీపీ మట్టా సురేష్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ఎంపీడీఓ వి.రాంబాబు, తహసీల్దార్ పీఎస్‌వీ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్, నీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు

చింతలపూడి : మండలంలో రానున్న వేసవిలో విద్యుత్ కొరత, తాగునీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఎంపీపీ బాణావతు రాంబాబు నాయక్ అన్నారు. స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో గురువారం నిర్వహించిన చింతలపూడి మండల పరిషత్ సర్వసభ్య సమావేశానికి ఆయన అధ్యక్షత వహించారు. పలు పంచాయతీల్లో తాగునీటి ఎద్దడి ప్రారంభమైందని సర్పంచ్‌లు అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. గృహనిర్మాణ శాఖ, తాగునీరు, రహదారులు తదితర అంశాలపై సభలో వాడివేడి చర్చ జరిగింది. ఎంపీపీ రాంబాబు నాయక్ మాట్లాడుతూ సమావేశాలకు అధికారులు తప్పనిసరిగా హాజరవ్వాలని ఆదేశించారు. సమావేశంలో జెడ్పీటీసీ ఎం నీరజా సుధాకర్, ఎంపీడీఓ చిన్న రాట్నాలు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు, ప్రగతిపై సమీక్ష

కుక్కునూరు: మండలంలో చేపట్టిన అభివృద్ధి పనులు, ప్రగతిపై గురువారం నిర్వహించిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా ఎంపీపీ చేబ్రోలు గీతావాణి మాట్లాడుతూ విద్యుత్ లోఓల్టేజీ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఉపాధి హామీ పథకంలో డ్రెయినేజీ పనులు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని సర్పంచ్ రావు మీనా వినోద్ కోరారు. వేసవిలో తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని తీర్మానించారు. సమావేశంలో జెడ్పీటీసీ కుంజా నాగేశ్వరావు, ఎంపీపీ చేబ్రోలు గీతావాణి, వైస్ ఎంపీపీ గాడిద రామచంద్రం, తహసీల్దార్ అచ్యుతాకుమారి, ఇన్‌చార్జ్ ఎంపీడీఓ పీ ఎస్ ఎన్ నరసింహరావు, ఎంపీడీఓ కార్యాలయ ఏఓ శేషగిరిరావు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలి




సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ లక్ష్మి

జంగారెడ్డిగూడెం: ఆరోగ్యం అందరి హక్కు అని, రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న వైద్యసేవలను సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ బత్తిన లక్ష్మి అన్నారు. జంగారెడ్డిగూడెంలో గురువారం జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాత వైద్యం పేదవాడికి చేరేవైందని, ఐదు లక్షలు ఉండే ఆరోగ్యశ్రీ సేవల పరిమితిని రూ. 25లక్షలకు పెంచారని వివరించారు. ప్రాథమిక వైద్యం ప్రతి ఇంటికీ అందాలనే లక్ష్యంతో జగనన్న ఆరోగ్యసురక్ష శిబిరాలు నిర్వహిస్తున్నట్టు చెప్పారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ముప్పిడి వీరాంజనేయులు, పట్టణ అధ్యక్షులు సీహెచ్ అచ్చిరాజు, పీపీఎన్ చంద్రరావు, నేకూరి కిషోర్, పార్టీ నాయకులు బత్తిన చిన్న, చిప్పాడ వెంకటన్న, మున్సిపల్ మేనేజర్ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

కామవరపుకోట: గత మూడు దశాబ్దాలుగా అభివృద్ధికి నోచుకోని కామవరపుకోట నుంచి అంకాలంపాడు, జలపవారి గూడెం మీదుగా కేఎస్ రామవరం, జీలకరగూడెం వరకు సుమారు 12 కిలోమీటర్ల రోడ్డు నిర్మాణ పనులు గురువారం పనులు ప్రారంభించారు. దీనికి ఎంపీ కోటగిరి శ్రీధర్‌బాబు, ఎంపీపీ మేడవరపు విజయలక్ష్మి, జెడ్పీటీసీ కడిమి రమేష్, మద్ది ఆంజనేయస్వామి దేవస్థానం చైర్ పర్సన్ కీసరి సరితా రెడ్డి చొరవతో రూ.7.40 కోట్లు నిధులు కేటాయించారు. ఈ పనులను మద్ది ఆంజనేయస్వామి దేవస్థానం చైర్ పర్సన్ కేసరి సరితా రెడ్డి, అంకాలంపాడు ఉప సర్పంచ్ కేసరి శ్రీహరి రెడ్డి గ్రామస్తులు పర్యవేక్షించారు. అంకాలంపాడు, జలపవారిగూడెం, కేఎస్ రామవరం గ్రామాల ప్రజలు, చింతలపూడి ఏఎంసీ మాజీ చైర్మన్ మేడవరపు అశోక్ శ్రీనివాస్, కేఎస్ రామవరం సర్పంచ్ మేడవరపు నమ్రత, అంకాలంపాడు సర్పంచ్ చొక్క స్వర్ణ, ఉపసర్పంచ్ కేసరి శ్రీహరి రెడ్డి, కేసరి నితిన్ రెడ్డి, ఎంపీటీసీ గోరిక క్రాంతి కుమార్, జలపవారిగూడెం భాస్కర్‌రెడ్డి యూత్ సభ్యులు హర్షం వ్యక్తం చేసి, సీఎం జగన్‌మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

విద్య, వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యత



కార్యక్రమంలో మాట్లాడుతున్న మంత్రి వనిత

ద్వారకాతిరుమల: విద్య, వైద్య రంగాలకు సీఎం జగన్ అత్యధిక ప్రాధాన్యతనిస్తూ, పేదరిక నిర్మూలనకు ఎనలేని కృషి చేస్తున్నారని హోం శాఖ మంత్రి తానేటి వనిత అన్నారు. మండలంలోని కొమ్మర, రాళ్లకుంట, సత్తెనగూడెం, ద్వారకాతిరుమల, దొరసానిపాడు గ్రామాల్లో గురువారం స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలతో మంత్రి వనిత అధ్యక్షతన సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి వనిత మాట్లాడుతూ జగన్ అమలు చేసిన పథకాల ద్వారా రాష్ట్రంలో పేదరికం 12 శాతం నుంచి 6 శాతానికి తగ్గిందన్నారు. ప్రతి కుటుంబాన్ని ఆర్థికంగా బలోపేతం చేసేందుకు అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రజల ఇంటి వద్దకే వాటిని అందించారని చెప్పారు. చంద్రబాబు హయాంలో జన్మభూమి కమిటీలకు ముడుపులు చెల్లిస్తేనే పథకాలు అందేవని గుర్తుచేశారు. పుట్టింటి ఆడపడుచుగా తన పై చూపిస్తున్న ఆదరాభిమానాలకు నియోజకవర్గ ప్రజలకు, నాయకులకు రుణపడి ఉంటానన్నారు. కార్యక్రమంలో గోపాలపురం నియోజకవర్గ పరిశీలకులు జీవీ, రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ చెలికాని రాజబాబు, ఎంపీపీ బొండాడ మోహిని, జెడ్పీటీసీ చిగురుపల్లి శామ్యూల్, పార్టీ మండల కన్వీనర్ ప్రతాపనేని వాసు, తాండ్ర సురేష్, తాండ్ర రమేష్, దాకారపు బంగారమ్మ, మానుకొండ కన్నయ్య, మానుకొండ నాగేశ్వరరావు, కేవీఆర్, మానుకొండ భీమయ్య, ముంగమూరి లక్ష్మణ్, ముంగమూరి నాగేంద్ర, మానుకొండ రామకృష్ణ, డొక్కా మంగరాజు, పాకనాటి ప్రసాద్ తదితరులున్నారు.

నృసింహ మహా యజ్ఞానికి ఏర్పాట్లు పూర్తి

ద్వారకాతిరుమల: సుందరగిరిపై స్వయంభూ లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని శుక్రవారం నిర్వహించే రుద్ర సుదర్శన సహిత నృసింహ 30వ మహాయజ్ఞానికి ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఏటా మహా శివరాత్రి సాయంత్రం మొదలుగా తెల్లవార్లు ఈ యజ్ఞాన్ని వైభవంగా నిర్వహిస్తారు. హైదరాబాద్‌కు చెందిన కొచ్చర్లకోట సత్యవెంకట లక్ష్మీనరసింహ గురుజీ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ యజ్ఞ క్రతువును యూట్యూబ్ ద్వారా ప్రత్యక్ష ప్రసారాన్ని వీక్షించవచ్చని సీహెచ్ కుటుంబరావు తెలిపారు. గురువారం ఆలయ యాగశాలలో ఏర్పాట్లను ఆయన పర్యవేక్షించారు.

ఉత్తమ యాజమాన్య పద్ధతులు పాటించాలి

జంగారెడ్డిగూడెం: రైతులు ఉత్తమ యాజమాన్య పద్ధతులు పాటించాలని వర్జీనియా పొగాకు బోర్డు జంగారెడ్డిగూడెం-1 వేలం కేంద్ర నిర్వహణాధికారి బి.శ్రీహరి రైతులకు సూచించారు. గురువారం అక్కంపేటలో పొటాషియం రిలీజింగ్ బ్యాక్టీరియం (కేఆర్‌బీ)పై క్షేత్ర దినోత్సవం నిర్వహించారు. శ్రీహరి మాట్లాడుతూ పొటాషియం రిలీజింగ్ బ్యాక్టీరియం ఆవశ్యకత, వాడకంలో మెళకువలు, ప్రకృతి వ్యవసాయం వంటి విషయాలను రైతులకు వివరించారు. సీటీఆర్ఐ ప్రతినిధి రమేష్ మాట్లాడుతూ కేఆర్‌బీ తయారీ విధానం, వాడకంపై ఎరువులు మొతాదును తగ్గించవచ్చన్నారు. కొత్త వంగడం ఎఫ్‌సీజే-2 గురించి వివరించారు. ఐటీసీ ప్రతినిధి ఎం చారువాక మాట్లాడుతూ రైతులు నాణ్యమైన పొగాకును పండించాలని గ్రేడింగ్‌లో అన్యపదార్థాలు (ఎన్‌టీఆర్ఎం) లేకుండా జాగ్రత్తపడాలని సూచించారు. బ్యారన్‌లో క్యూరోమీటర్ విధిగా వాడాలన్నారు. జీపీఐ ప్రతినిధి జనార్ధన్, ఇతర కంపెనీ ప్రతినిధులు, పొగాకు బోర్డు ఫీల్డ్ అధికారి దాస్ పాల్గొని రైతులకు తగు సూచనలు, సలహాలు అందించారు. కార్యక్రమంలో పొగాకు బోర్డు సిబ్బంది, కేఆర్‌బీ వాడిన రైతు నులకాని సుబ్రహ్మణ్యం, అక్కంపేట రైతులు పాల్గొన్నారు.

రావణబ్రహ్మ వాహనంపై ఊరేగిన శివయ్య

ద్వారకాతిరుమల: శ్రీవారి ఆలయానికి ఉపాలయమై, క్షేత్రపాలకునిగా విరాజిల్లుతోన్న శ్రీ భ్రమరాంబ మల్లేశ్వర స్వామివారి ఆలయంలో శివయ్య కల్యాణోత్సవాల్లో భాగంగా గంగా పార్వతీ సమేత శివదేవుడు శేషవాహనంపై క్షేత్ర పుర వీధుల్లో గురువారం రాత్రి అట్టహాసంగా ఊరేగారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని శుక్రవారం రాత్రి శివకల్యాణ మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని తిలకించేందుకు భక్తులు పెద్ద ఎత్తున తరలిరావాలని ఆలయ ఈఓ త్రినాథరావు కోరారు.

రంగా విగ్రహ ఏర్పాటుకు శంకుస్థాపన

కుక్కునూరు: కుక్కునూరు కాపుసంఘం ఆధ్వర్యంలో స్థానిక ఎంపీడీఓ కార్యాలయ సమీపంలో గురువారం వంగవీటి రంగా విగ్రహ ఏర్పాటుకు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో కాపుసంఘం నాయకులు మల్లెల చంటినాయుడు, ములిశెట్టి నాగేశ్వరావు, యుగంధర్, కుక్కునూరు గోపరాజు, మంత్రి గోపాలకృష్ణ, కుక్కునూరు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ఫలితాలు సాధించాలి

చింతలపూడి : ప్రభుత్వం కల్పించిన సౌకర్యాలను వినియోగించుకుని ఉత్తమ ఫలితాలు సాధించాలని రాఘవాపురం సొసైటీ చైర్ పర్సన్ గిరి భోగారావు అన్నారు. రాఘవాపురం జిల్లా పరిషత్ హైస్కూల్ గురువారం 9, 10 తరగతుల విద్యార్థుల ఫేర్‌వెల్ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. విద్యార్థులకు పరీక్ష మెటీరియల్ అందజేశారు. పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

రాగివైరు చోరీ

జంగారెడ్డిగూడెం: ఇద్దరు రైతులకు చెందిన పొలంలోని ట్రాన్స్‌ఫార్మర్ రాగివైరు చోరీకి గురైంది. హెచ్‌సీ శ్రీనివాసరెడ్డి తెలిపిన వివరాలు ప్రకారం.. ఈ నెల 5వ తేదీ రాత్రి కంపరం నాగ నరసింహారావు, ఎల్లిన సూర్యనారాయణలకు చెందిన పొలాల్లోని 16కేవీఏ ట్రాన్స్‌ఫార్మర్‌లను గుర్తుతెలియని వ్యక్తులు పగులగొట్టి అందులోని రాగి వైరును చోరీ చేశారన్నారు. ఏపీఈపీడీసీఎల్ తాడువాయి ఏఈ సందక శ్రీనివాసులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని హెచ్‌సీ తెలిపారు.

కళాశాలలో అవగాహన సదస్సు

జంగారెడ్డిగూడెం: స్థానిక సీఎస్‌టీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బోధనా పద్ధతులపై అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రిన్సిపాల్ ఎస్ ప్రసాద్ బాబు మాట్లాడుతూ విద్యార్థులందరినీ ఉన్నత స్థానాల్లో ఉండే విధంగా చేయటానికి ఇలాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. అధ్యాపకులు సీహెచ్ బదరీ నారాయణ, ప్రొఫెసర్లు ఆర్ రాధ, ఎస్ దుర్గాభవాని మాట్లాడారు.